TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

సంచిక: 25 సంపుటి: 03 ఎడిటర్: సీతార్ల సురేష్ శనివారం 12 ఏప్రిల్ 2025 పేజీలు: 8

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

## బహుజనుల ఉద్దారకుడు పూలే

**జనం వెలుగు, ఆర్మూర్:–** మహిళల విద్యతో పాటు బహుజనులను ఉద్ధరించడానికి మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు మరు వలేనివని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ అన్నాడు. ఈఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 198 జయంతిని పురస్కరించుకుని పూలే ఫోటోకు పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాడు. బహుజన చైతన్య దీప్తి, సా మాజిక ఉద్యమాలకు మార్గదర్శి, వివక్షలపై పోరాడి, మహిళా విద్యకు విశేష కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆయన కొనియాడాడు. 18 వ శతాబ్దంలో మనిషిని మనిషిగా చూడకుండా బహుజనులకు ఎలాంటి హక్కులేనపుడు సమాన గౌరవం దక్కాలని బానిసలుగా చూడకూ డదని హస్తి హక్కు, భూమి హక్కు, కేవలం ఉన్నత కుటుంబీకులు మాత్రమే చదువుకోవాలని ఇతరులు చదవాలని ప్రయత్నిస్తే నాలుక కత్తిరించడం స్త్రీల భర్త చనిపోతే భర్తతో పాటు సతీసహగమనం చితి మంటల్లో వేయడం ఆ రోజుల్లో సాంప్రదాయంగా జరిగిందని ఆయన తెలిపాడు. భర్తతో పాటు సతీ సహగమనం చెయ్యకూడదని దానికి వ్యతిరేకంగా రాజరామోహన్ రాయ్ స్పూర్తితో పోరాడింది పూ



లేనని ఆయన అన్నాడు. కూలీలకు వెట్టిచాకిరి బతుకులు ఉండకూడదని శ్రమకు తగ్గ కూలీ ఇవ్వాలని ఆయన అన్నాడు. పూలే 1927 లో పుట్టినపుడు బహుజనుల పిల్లలకు చదువుపై నిషేధం ఉండగా పూలే చదువుకోవాలని గాఢమైన కోరికతో స్కూల్ కు వెళ్ళితే ఉన్నత వర్గాల పిల్లలు స్కూల్ నుండి తన్ని తరిమేస్తే ఒక ముస్లిం ఉపాధ్యాయుడు ప్రోత్సాహంతో చదువు కొనసాగడం జరిగిందని ఆయన తెలిపాడు. ఇక పోతే యుక్త వయస్సులో పెళ్లి కాగానే తన భార్య సావిత్రి భాయి పూలే ను స్త్రీలకు చదువు చెప్పాలని పూరమాహించి రాత్రి వేళల్లో పాఠశాలలను పూలే ప్రారంభించాడని దీంతో ఉన్నత వర్గాలు పూలేని తీవ్రంగా వ్యతిరేకించారని ఆయన అన్నాడు, సావిత్రి భాయ్ పూలేను అడుగడుగున అడ్డగించారనీ అయిన పూలే దంపతులు భయపడకుండా వారి అడ్డంకులను ఎదుర్కొని స్త్రీల, బహుజనుల కోసం రాత్రి పాఠశాలలు నడిపారని ఆయన తెలిపాడు. బహునుల హక్కులు రాజకీ య హక్కుల కొరకు సమానత్వం కోసం పోరాటం చేయటం సతీ సహగమనాన్ని వ్యతిరేకించటం చదవటం వల్ల మన హక్కులే కాకుండా ఉన్నత స్థానానికి చేరుకో గలమని పూలే అన్నాడని ఆయన తెలిపాడు. రాజరికం పాలన మనకు వద్దని ప్రజలను పూలే చైతన్య పరిచాడని పూలే దంపతులు మన కట్టు బాట్లను దిక్కరిస్తున్నారని ఒక రోజు సావిత్రి భాయి పూలే రాత్రి పాఠశాలకు వెళ్ళి ఇంటికి తిరిగి వస్తొండగా సావిత్రి భాయి పై మల మూత్రాలను చల్లారని, భయంకరమైన దారుణానికి ఒడిగట్టారని అయిన మూర?పు సమాజానికి భయపడక స్త్రీల కోసం రాత్రి వేళల్లో పాఠశాలలను ధైర్యంగా నడుపడమే గాకుండా తమకు పిల్లలు పుడితే స్వార్థం పెరిగి స్త్రీల విద్య, బహుజనుల సామాజిక చైత్యం కోసం పోరాటం ఎక్కడ ఆగి పోతుందోనని పిల్లలను కనలేని పెద్ద త్యాగపురుషులు పూలే దంపతులు అని ఘనంగా ఆయన నివాళి అర్పించాడు. పూలే దంపతులు స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో నూటికి 80 శాతం గల బహుజన రాజ్యం స్థాపిస్తామని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు పచ్చిమట్ల రమేష్ గౌడ్ కొండి రామచందర్, రాం ప్రసాద్, ఉప్లూర్ వెంకట్, శ్రీకాంత్ గౌడ్, గుజ్జేటి రాము, వెంకట్రావ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల బార్ ఎన్నిక



**జనం వెలుగు, ఆర్మూర్:–** ఆర్మూర్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడుగా జక్కుల శ్రీధర్ 18 ఓట్ల మెజారిటీతో, ఉపాధ్యక్షుడుగా ఆనంద్ 3 ఓట్ల మెజార్టీతో, ప్రధాన కార్యదర్శిగా జెస్సు అనిల్ కుమార్ 9 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఈ యొక్క కమిటీలో సంయుక్త కార్యదర్శిగా మద్దుల గంగారం, కోశాధి కారిగా గజ్జల చైతన్య, గ్రంథాల కార్యదర్శిగా కుందారం శ్రావణ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదుల ఆర్మూర్ బార్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల విజయానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ, న్యాయవాదులు మాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన న్యాయవాదులందరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలను తెలిపాడు. ఈ న్యాయవాదుల సమస్యల పరిష్కారాని కై కృషి చేస్తామని బార్ అసోసియేషన్ అభివృద్ధికై న్యాయవాదుల సలహాలు సూచనలు తీసుకొని ముందుకు పోతామని ఆయన తెలిపాడు.

## బిఎస్పి మండల అధ్యక్షుడిగా ఎస్.ఎస్. కార్తీక్ నియామకం



**జనంవెలుగు నందిపేట్:** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పి) నందిపేట్ మండల అధ్యక్షుడిగా చింరాజ్ గ్రామానికి చెందిన ఎస్.ఎస్. కార్తీక్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని జిల్లా కమిటీ సమక్షంలో ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షులు బొర్రోల్ల సురేష్ ప్రకటించారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్తీక్ స్పందించారు. తన నియామకంతో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, బహుజనుల హక్కుల కోసం పోరాడుతానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్తీక్ కు అభినందనలు తెలిపారు.

## హనుమాన్ శోభాయాత్రకు బారీ బందో బస్తు



### శాంతియుత నిర్వహణకై 1300 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ కమీషనర్.

**జనం వెలుగు, నిజామాబాద్:–** నిజామాబాద్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిదిలలోని ఈ నెల 12న నిర్వహించే హనుమాన్ జయంతి, శోభాయాత్ర, అన్నదాన కార్యక్రమాలకు ఏలాంటి ఆటంకాలు జరుగకుండా శాంతియుతంగా నిర్వహించాలని పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య తెలిపాడు. ఇందుకోసం నిజామాబాద్ ఖమ్మం, రాజన్న సిరి సిల్ల,భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల నుండి పోలీస్ సిబ్బంది, టిఎస్–ఎస్పి బెటాలియన్ పోలీస్ సిబ్బంది, నిర్వాహణ కోసం దాదాపు 1300 మందితో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన తెలిపాడు. నిజామాబాద్ డివిజన్ పరిధిలలో హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను శోభాయాత్ర ప్రారంభం నుండి చివరి వరకు దారి పోడువున సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలు ఏర్పాట్లు, బైనా క్యూలేర్లతో పర్యవేక్షణ, పాత నేరస్థులపై గట్టి నిఘా పటిష్ట పర్చుడం జరిగిందని ఆయన తెలిపాడు. అన్ని చోట్ల పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపాడు. ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా ప్రతీ ఒక్కరు అన్ని రకాల జాగ్రత్తలు వహించాలని ఆయన తెలిపాడు. శోభాయాత్ర ప్రారంభం నుండి ప్రశాంతంగా సాగేందుకు యాత్ర నిర్వాహాకులు, భక్తులు యాత్రలో పాల్గొనే ప్రజలు నిబంధనల ప్రకారం నడుచుకుంటు పోలీసులకు సహాకరించాలని, శోభాయాత్రను అందరు శాంతి యుతంగానే జరుపుకోవడం అందరికి శ్రేయస్సుకరమని, ఎలాంటి రూమర్లను నమ్మవద్దని, ప్రతి ఒక్కరు స్నేహభావంగా ఉండాలని ఆయన తెలిపాడు. శనివారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఈ దిగవ తెలియజేసిన రోడ్డు మార్గంలో తమరి వాహనాలు వెళ్ళవలసి ఉంటుందని ఆయన తెలిపాడు. హైదరాబాద్, ఆదిలాబాద్, వరంగల్ వెళ్లవలసిన బస్సులు ఆర్టీసి బస్ స్టాండ్, జడ్పి "టి" రోడ్, నిర్మల హృదయ స్కూల్ ముందు నుండి అంబెడ్కర్ కాలనీ, దుబ్బ రోడ్, గిరిరాజ్ కాలనీ నుండి బైపాస్ రోడ్డు చేరుకోవాలని ఆయన అన్నాడు. బోధన్ నుండి వచ్చి పోయే వాహనాలు అర్సపల్లి రైల్వే గేట్ నుండి కొత్త కలక్టరేట్, కంటేశ్వర్ బై పాస్, కంటేశ్వర్ టెంపుల్ "టి" జంక్షన్, ఎన్టీఆర్ చౌరాస్తా, ఆర్టీసీ బస్ స్టాండ్ చేరుకోవాలని ఆయన తెలిపాడు. బాన్స్వాడ నుండి వచ్చి పోయే వాహనాలు వర్ని చౌరాస్తా నుండి పులాంగ్ సర్కిల్, కోర్ట్ సర్కిల్, ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్ ఆర్టీసి బస్సు స్టాండ్ చేరుకోవాలని ఆయన తెలిపాడు. నిజామాబాద్ డివిజన్ మొత్తం సిబ్బంది పోలీస్ కమీషనర్, అదనపు పోలీస్ కమీషనర్లు ఏసిపి లు, సిఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, మహిళా కానిస్టేబుల్స్, స్పెషల్ పార్టీలు, ఇతర సిబ్బంది దాదాపు 1300 మంది బందోబస్తులో విధులు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించాడు.